

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

శనివారం 21, జనవరి 2023 పేజీలు 08

## తాతా నిఖిల్ చౌదరి కి

# కన్నీటి వీడ్కోలు

- ఎమ్మెల్సీ తాతా మధు సూదన్ అన్న కుమారుడు నిఖిల్ చౌదరికి పలువురు ప్రముఖుల కన్నీటి నివాళులు
- కడసారి చూపుకోసం తరలివచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, బంధువులు
- శోకసంద్రంలా పిండిప్రోలు గ్రామం
- కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్సీ తాతా మధును ఓదార్చిన ప్రముఖులు
- ముగిసిన నిఖిల్ అంత్యక్రియలు
- తాతా మధును ఫోన్‌లో పరామర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు

వనం నాగయ్య, కెరటం న్యూస్







ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నకుమారుడు నిఖిల్ చౌదరి అంత్యక్రియలు వారి స్వగ్రామం తిరుమ లాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్నేహితుల కన్నీటి వీడ్కోలుతో శుక్రవారం అంత్య క్రియలు నిర్వహించారు. నిఖిల్ చౌదరి మరణంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. నిఖిల్‌ను కడసారి చూసుకునేందుకు జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలనుండి బంధువులు, స్నేహితులు, రాజకీయ, మీడియా, సమాజిక, ఉద్యోగ సంఘాల బాధ్యులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు కన్నీరు పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబంలో జరిగిన విషాదాన్ని చింతిస్తూ వివిధ రాజకీయ ప్రముఖులు వారి నివాసంలో నిఖిల్ చౌదరి ప్రార్థేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తపరిచారు.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ రెడ్డి, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఇల్లందు శాసనసభ్యురాలు హరిప్రియ, హరిసింగ్ నాయక్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్, వైరా శాసనసభ్యులు రాముల నాయక్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర మేయర్ నీరజ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భాగం హేమంతరావు, ఐఎంఏ అధ్యక్షులు డా.బాగం కిషన్ రావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్ లాల్, చంద్రావతి, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ కమర్తపు మురళి, తుమ్మల యుగేందర్, జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున అంతిమయాత్ర లో పాల్గొని సంతాపం తెలియజేసినారు.